


అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 20 జూలై 2026 పేజీలు : 04


# లైనింగ్‌తో రైతుల ఆశలకు గండి కొట్టారు

**- అనంతకు కృష్ణ జలాలు వైఎస్ఆర్ చలవే..! - హాంద్రీనీవా నిర్వీర్యంకు కూటమి కుట్రలు - నాసిరకం లైనింగ్‌తో భారీ అవినీతి**

**- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం పోరాటం ఉధృతం చేస్తాం - హాంద్రీనీవా కాలువ పరిశీలనలో వైసిపి ముఖ్య నేతలు విమర్శలు**




రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత , పాదయాత్రలో పాల్గొన్న వైసిపి నేతలు




నాసిరకం లైనింగ్ పనులను పరిశీలిస్తున్న వైసిపి ముఖ్య నేతలు , భారీగా హాజరైన పార్టీ శ్రేణులు

**అనంతపురం సిటీ, జులై 19 ప్రభాతవార్త**

హంద్రీనీవా కాలువకు లైనింగ్ చేపట్టి రైతుల ఆశలకు గండి కొట్టారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. రాయలసీమ సాగునీటి హక్కుల కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించే కార్యక్రమంలోభాగంగా ఆదివారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం చోలసముద్రం సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువను వైసిపి నేతలు పరిశీలించారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి నంద్యాల, కర్నూలు జిల్లాల వైసిపి జిల్లాల అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎస్‌వి మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, ఎమ్మెల్సీ మంగమ్మ, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ నార్పల సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు కిలోమీటర్లు పాదయాత్ర గా వెళ్లి హంద్రీనీవా కాలువలో నాసిరకంగా జరిగిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కరువుకు నిలయమైన అనంతపురంజిల్లాకు కృష్ణ జలాలు శరణ్యమని, దశాబ్దాల పాటు ఎందరో నేతలు, రైతులు పోరాటాలు, త్యాగా లు చేశారన్నారు. పోరాటాల ఫలితం గా గతంలో ఎన్టీఆర్ హంద్రీనీవాకు పునాది రాయి వేస్తే అనంతరం చంద్ర బాబునాయుడు 40 టీఎంసీల నుంచి 5టీఎంసీలకు కుదించి పునాదినాటికే పరిమితం చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రిగా వైఎస్.రాజశేఖ ర్‌రెడ్డి బాధ్యతలుచేపట్టిన తర్వాత హంద్రీనీవా పనుల ను పరుగులు పెట్టించి తొలి దశలో జీడిపల్లి వరకు నీటిని అందించే విధంగా పనులను పూర్తి చేసి రెండో దశ పనులను కూడా 70 శాతం పూర్తి చేశారన్నారు. అనంతపురం జిల్లాకు కృష్ణజలాలు వచ్చాయంటే అది దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చలవే అని కొనియాడారు. అదే స్ఫూర్తితో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే హంద్రీనీవా కాలువ సమర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు పెంచేందుకు చర్యలు తీసుకుంటే కూటమి ప్రభుత్వం అధికారం లోకిరాగానే 3,850 క్యూసెక్కులకు హంద్రీనీవాను పరిమితం చేయడం దుర్మార్గ కరమన్నారు. లైనింగ్‌వల్ల భూగర్భ జలాలు అడుగంటాయని, రైతులు ఎవరు ఆందోళనచెంది అఘాయిత్యా లు చేసుకోవద్దని, వైసిపి అధికారంలోకి రాగానే హంద్రీనీవాను 11,500 క్యూసెక్కులకు విస్తరిస్తామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. 3వేల కోట్లతో చేపట్టిన హంద్రీనీవా లైనింగ్ పనులు నాసిరకంగా జరిగాయని విమర్శించారు. హంద్రీనీవాను అడ్డుపెట్టుకుని కూటమి భారీ దోపిడి చేపట్టారని విమర్శించారు. కాంట్రాక్టర్లు బాగుపడ్డారు తప్పా రైతులకు లైనింగ్ వల్ల నష్టం జరిగిందన్నారు. హంద్రీనీవాపై మిగతా 3 లో....



వార్తకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజల మన్ననలు పొందుతున్న
వార్త దినపత్రికకు
30వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
తెలుపుతూ...
డి. ఎన్. ప్రవీణ్ రెడ్డి
తెలుగు యువత జిల్లా కార్యదర్శి
పెద్దిరెడ్డి గ్రామం, పరిగి మం॥.




వార్తకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పఠకమూరి శ్రీనివాసులు - జిల్లా అధ్యక్షులు
నేసే రవి - జిల్లా ప్రధాన కార్యదర్శి
డా॥ హెచ్. గోవిందు - రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు
జి. నరేష్ బాబు - ఆర్థిక వనరుల కమిటీ సభ్యులు
సి. ఓబులేసు - రాష్ట్ర కౌన్సిలర్
వై. గంగాద్రి - రాష్ట్ర కౌన్సిలర్
ఎం. వెంకటేష్ - జిల్లా ఆర్థిక కార్యదర్శి
ఎం. సురేంద్ర బాబు - జిల్లా లడవపు ప్రధాన కార్యదర్శి
ఈ. వరలక్ష్మి - జిల్లా మహిళా కార్యదర్శి
జి. రామామూర్తి - జిల్లా కార్యదర్శి
నోబుల్ టీచర్స్ అసోసియేషన్
అనంతపురం జిల్లా.


## పీఠాధిపతి పార్థీవ దేహాన్ని దర్శించుకున్న మంత్రి పయ్యావుల కేశవ్

**-పార్థీవ దేహానికి పూలమాలవేసి నమస్కరించి ఘన నివాళి**



గవిమఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి పార్థీవ దేహాన్ని దర్శించుకొని పూలమాల వేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త**

శివైక్యం పొందిన గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి పార్థీవ దేహాన్ని ఆదివారం మధ్యాన్నం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహాలరాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దర్శించుకున్నారు. స్వామీజీ అంత్రక్రియలు మొదలైన సమయంలో మఠానికి చేరుకున్న మంత్రి నేరుగా పీఠాధిపతుల అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్న ప్రదేశానికి చేరుకొని స్వామీజీ పార్థీవ దేహానికి పూలమాలవేసి నమస్కరించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి జగద్గురు కరిబసవరాజేంద్ర మహాస్వామిను పరామర్శించి స్వామీజీ శివైక్యం, అంతిమ యాత్ర, సమాధి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మఠం సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబస రాజేంద్ర స్వామిను నమస్కరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం..

**ప్రజా దర్బార్‌లో అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత**

**త్వరిత పరిష్కారానికి అధికారులను ఆదేశించిన మంత్రి**



ప్రజాదర్బార్ లో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ జులై 19 ప్రభాతవార్త**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పెనుకొండ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో నియోజకవర్గం నలుమూలల నుంచి ఆదివారం వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందజేసిన అర్జీలను మంత్రి సవిత పరిశీలించి, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, అర్జీలను త్వరితగతిన పరిష్కరించి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి పౌరుడికి పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రజా పాలనకు నిదర్శనమని మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు.


రాయదుర్గంకు పీఏబీఆర్ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరాకు డీపీఆర్ సిద్ధం చేయండి 4 >>>

అతను జగన్ మామయ్య కాదు.. తుగ్లక్ మామయ్య.. - ఎమ్మెల్యే దగ్గుపాటి..


## ప్రజాభిమానం కోల్పోయి ఉనికి కోసమే వైఎస్సార్‌సీపీ పాట్లు..!

- 2014-19 మధ్య సీఎం చంద్రబాబునాయుడు చొరవతో వేగంగా హాంద్రీనీవా విస్తరణ పనులు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చాక జగన్ అర్థాంతరంగా పనులు నిలిపివేశారు
- గడిచిన రెండేళ్లలో హాంద్రీనీవా కాలువ విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాం
- గత ఏడాది కాలువ ద్వారా రికార్డుస్థాయిలో 60 టీఎంసీలకుపైగా నీటిని తీసుకొని రాగలిగాం
- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- విప్ కాలవ శ్రీనివాసులుతో కలిసి ఉరవకొండవద్ద విస్తరించిన హాంద్రీనీవా కాలువ పరిశీలన



ఉరవకొండ పట్టణ శివారులో ఇటీవల విస్తరణ పనులు జరిగిన హాంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త**

ప్రజాభిమానం కోల్పోయిన వైఎస్సార్‌సీపీ నాయకులు రాజకీయ ఉనికి కోసం తాపత్రయ పడుతున్నారని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విమర్శించారు. ఆదివారం వారు ఉరవకొండ పట్టణ సమీపంలో ఇటీవల విస్తరించిన హాంద్రీనీవా కాలువను పరిశీలించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్, విప్ కాలవ శ్రీనివాసులు విలేఖరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు హాంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి నిర్లక్ష్యం చేసి ఇప్పుడు కాలువ పరిశీలన పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని ఆరోపించారు. 2014-19 మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో హాంద్రీనీవా కాలువ విస్తరణ పనులు వేగంగా సాగాయన్నారు. 2019 నాటికే దాదాపు 35శాతం పనులు పూర్తికాగా అనంతరం అధికారంలోకి వచ్చిన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వాటిని అర్థాంతరంగా నిలిపివేసి ప్రాజెక్టు పురోగతిని పూర్తిగా దెబ్బతీసిందని వాపోయారు. జగన్మోహన్‌రెడ్డి తన పాలనలో హాంద్రీనీవా కు 500 కోట్ల రూపా యలు కూడా ఖర్చు చేయలేదన్నారు. కాలువను 6వేల క్యూసెక్కులకు విస్తరి స్తామని, సమాంత రంగా మరో కాలువ నిర్మిస్తామని నమ్మ బలికి అధికారంలో ఉన్నన్ని రోజులు విస్తరణ ఊసే ఎత్తకుండా జిల్లా ప్రజా నీ కా ని న్ని నిలువునా మోసగించారని జగన్మోహన్‌రెడ్డిను వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. విస్తరణ పనులను నిలిపివేసి తట్టెడు మట్టి కూడా ఎత్తని వైఎస్సార్‌సీపీ నాయకులకు హాంద్రీనీవా గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలోనే హాంద్రీనీవా కాలువ విస్తరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయగలిగామన్నారు. అనంతపురం జిల్లా ప్రజలు, రైతుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉన్న చిత్తశుద్ధికి హాంద్రీనీవా పనులే నిదర్శనమన్నారు. గత ఏడాది రికార్డు స్థాయిలో హాంద్రీనీవా కాలువ ద్వారా 60 టీఎంసీలకు పైగా నీటిని తీసుకురావడం చంద్రబాబునాయుడు ప్రభుత్వం సాధించిన ఘన విజయమన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో చంద్రబాబు చిత్తశుద్ధిని ఇటీవల నెల్లూరులో జరిగిన వైఎస్సార్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశంలో స్వయాన ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రస్తావించి ప్రస్తుతించిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత పార్టీ అంతర్గ సమావేశాల్లో వాస్తవాలు మాట్లాడుతూనే, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జిల్లా వైఎస్సార్‌సీపీ నాయకులు హాంద్రీనీవా పరిశీలన పేరుతో సరికొత్త డ్రామాలకు తెర లేపారని దుయ్యబట్టారు. భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చే పరిస్థితే లేదని, మళ్లీ మళ్లీ చంద్రబాబునాయుడు నాయకత్వానికే ప్రజలు పట్టం కడతారన్నది రేపటి సత్యమని మంత్రి పయ్యావుల కేశవ్, విప్ కాలవ శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి అంత్యక్రియలు

- ఉరవకొండలో వేలాది మందితో భక్తులతో కొనసాగిన స్వామీజీ అంతిమయాత్ర - మఠంలో వీరశైవ సంప్రదాయ ఆచారాలతో కొనసాగిన అంతిమ సంస్కారాలు - ఆంధ్రప్రదేశ్, కర్నాటక తదితర రాష్ట్రాల నుండి భారీగా తరలివచ్చి మఠాధీశులు - పీఠాధిపతికు అశ్రునయనాలతో కడసారి వీడ్కోలు పలికిన శిష్యులు, భక్తులు - సంతాప సూచకంగా మూతబడిన వివిధ వ్యాపార సముదాయాలు




ఉరవకొండలో ఆదివారం జరిగిన గవిమఠ సంస్థానం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి అంతిమ యాత్ర , అంతిమ యాత్రలో గజలక్ష్మి




సమాధిలో పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి, పీఠాధిపతి తలపాగాను ఉత్తరాధికారి జగద్గురు కరిబసవరాజేంద్రస్వామి తలకు చుడుతున్న గురువులు

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త**

ఉరవకొండ గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి అంత్యక్రియలు ఆదివారం ఉరవకొండ గవిమఠ సంస్థానంలో ఆయన ఎంపిక చేసుకున్న ప్రదేశంలో వీరశైవ ఆచార సంప్రదా యాల ప్రకారం శాస్త్రో క్తంగా వైభవంగా జరిగాయి. వయసు రిత్యా ఏర్పడిన అనారోగ్య కార ణాలతో పీఠాధిపతి శనివారం ఉదయం శివైక్యం పొందిన విషయం తెలిసిందే. ఈక్రమం లో ఆదివారం ఉదయం ప్రత్యే కంగా రకరకాల పూలతో ముస్తాబు చేసిన ట్రాక్టర్‌లో పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి పార్థీవదేహాన్ని ఫ్రీజర్ బాక్సులో ఉంచి మేళతాళాలు నడుమ స్వామీజీకు ప్రీతిపాత్రమైన గజలక్ష్మి (మఠం ఏనుగు) ముందు నడవగా దారి పొడవునా బాణాసంచా పేల్చుతూ పట్టణ ప్రధాన వీధుల్లో అంతిమ యాత్ర నిర్వహించారు. మఠంవద్ద నుండి మొదలైన అంతిమయాత్ర పాత బళ్లారి రోడ్డు, 11వ వార్డులోని రామలింగచౌడేశ్వరి ఆలయం ముందు నుండి కామన్నకట్ట గాంధీ బజార్, వీరభద్రస్వామి, పాండురంగస్వామి, సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాల మీదుగా పంచాయతీ కార్యాలయం రోడ్డు గుండా మఠం వరకు కొనసాగింది. గత 3 సంవత్సరాల క్రితమే పీఠాధిపతి తన సమాధి కోసం స్థలం ఎంపికచేసి భూమిపూజ చేసిన ప్రదేశంలోనే వీరశైవ సాంప్రదాయం ప్రకారం ఆచార పద్దతులతో స్వామీజీ పార్థీవ దేహాన్ని సమాధిలో ఉంచారు. అనంతరం శివైక్యం పొందిన పీఠాధిపతి తలపాగాను తీసి గురువులు ఉత్తరాధికారి కరిబసరాజేంద్రస్వామి తలకు చుట్టిన అనంతరం ఆయన ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు, అభిషేకాలు నిర్వహించి అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని చౌకీమఠం కళ్యాణిస్వామి, మఠం సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, వివిధ మఠాధీశులు, భక్తులు పాల్గొన్నారు. ఉరవకొండ సీఐ మహానంది మిగతా 3 లో...

## ఇక్కడ పనిచేయలేం బాబోయ్...!

**- రీప్యాట్రేషన్ కు లెటర్లు పెట్టుకున్న పలువురు సెక్టోరియల్స్ ఉద్యోగులు**

**- ఓ అధికారి ప్రవర్తనే కారణం - ఇది అనంతపురం సమగ్ర శిక్షలోని పరిస్థితి**

**అనంతపురం న్యూటౌన్, జూలై 19 ప్రభాతవార్త**

**ఆకార్యాలయంలో ఎంతోఇష్టంతో పనిచేయడానికి దరఖాస్తుచేసి నిబంధనల ప్రకారంగా ఎంపికై వచ్చిన పలువురు అసిస్టెంట్ సెక్టోరియల్స్ ,పలువురు ఉద్యోగులు తాము ఇక్కడపనిచేయలేం బాబోయ్ అంటున్నారు. అక్కడ ఓ అధికారి ప్రవర్తన వలన కఠినమైన నిర్ణయం తీసుకొని రీప్యాట్రేషన్‌కు లెటర్లు పెట్టుకున్నారు.**




అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు కార్యాలయంలో సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌గా టీచర్లు, ఉద్యోగులుగా నాన్ టీచింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఒక కార్యాలయంలో పనిచేసేటప్పుడు ఉద్యోగులందరూ కలిసిమెలిసి పనిచేయాల్సి ఉంది. అయితే ఓ అధికారి తన విధులపై తనకు ఏమాత్రం అవగాహన లేకపోయినప్పటికీ.... మీ విధులు ఈ విధంగా ఉంటాయని నిబంధనల ప్రకారం గా చెప్పిన ఉద్యోగులపై ఆ ఉద్యోగి దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అప్పట్లో దురుసుగా ప్రవర్తించిన ఘటనపై వార్త దినపత్రికలో కథనం వస్తే.. ఇలాంటి కథనాలకు తాను భయపడను అని... నేనుఇంకా మూడేళ్లు ఇక్కడేఉంటానని, అప్పటి వరకు నన్ను ఎవరు ఏమి చెయ్యలేరని బహిరంగంగానే కార్యాలయంలోనే మాట్లాడటం జరిగింది. ఈ విషయం తెలిసిన తర్వాత ఇలాంటి ఉద్యోగిని మందలించాల్సిన ఓ అధికారి మందలించకపోవడంతో ఆయన అలాగే ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాగా పని చేద్దామని ఉద్యోగుల పనిలో నిమగ్నమై ముందుకెళుతుంటే... ఆ ఉద్యోగి ఆ అధికారి అండతో పలు రకాలుగా అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిసింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడే మరికొన్ని రోజులు కొనసాగితే భవిష్యత్తులో అనవసరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇప్పటికే మనసు చంపుకొని పనిచేస్తున్నామని..... అవి కారణాలు చూపకుండా, వ్యక్తిగత కారణాలు చూపుతూ రీప్యాట్రేషన్ కోసం లెటర్లు పెట్టుకోవడం జరిగింది. అందులో అసిస్టెంట్ ఐఈడి రామచంద్ర దాదాపు ఏడాది క్రితమే రీప్యాట్రేషన్ కోసం దరఖాస్తు పెట్టుకుంటే జిల్లా కలెక్టర్ అప్రూవల్ చేసి ఎస్పిడి కి పంపించడం జరిగింది. కానీ ఇంతవరకు ఆయన్ను రిలీవ్ చేయలేదు. అలాగే జిసిడిఓ కవిత కూడా ఎంతో ఇష్టంతో పని చేయాలని రెండోసారి వచ్చి కొన్ని నెలలకే రీప్యాట్రేషన్ కోసం లెటర్ పెట్టడం జరిగింది. అలాగే ఏపీవో నారాయణస్వామి కూడా ఇటీవల రీప్యాట్రేషన్ కోసం ఏపీసికి లెటర్ ఇవ్వడం జరిగింది. అయితే అధికారుల నుండి స్పందన లేకపోవడంతో ఆయన తాజాగా రాష్ట్ర కార్యాలయంలో లెటర్ మిగతా 3 లో...

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

40 సంవత్సరాల తర్వాత కలయిక అమోఘం
: జాయింట్ డైరెక్టర్ రాజశేఖర్
క్రమశిక్షణ మంచి విద్యా బోధనతో ఉన్నత స్థానాలు
: పూర్వపు విద్యార్థులు
ఈనాటి కలయిక దైవ సంకల్పం : బ్రమ్మాకుమారి శ్రీదేవి



పూర్వ విద్యార్థుల సమ్మేళన కలయిక

**రొద్దం జులై 19 ప్రభాతవార్త**

రొద్దం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో ఆదివారం 1985-1986 సంవత్సరంలో విద్యను అభ్యసించిన 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ముందుగా ప్రార్థనతో సమావేశం ప్రారంభించి ఆనాడు విద్యాబోధనలో నేర్పించిన గురువులను స్మరించుకున్నారు అనారోగ్య కారణంగా మన మధ్యలో లేని గురువులను విద్యార్థులను తలుచుకుని ఆవేదన వ్యక్తం చేశారు ఆనాడు గురువులు నేర్పిన విద్య పదాలతో ఈనాడు మంచి ఉన్నత స్థానాల్లో ఉన్నామని జీవితంలో ఎదుగుదలకు సంపాదించడానికి వారు నేర్పిన జ్ఞానమే మాకు మార్గమని గుర్తు చేసుకున్నారు ఇదే సందర్భంగా బ్రహ్మకుమారి శ్రీదేవి ఆత్మబక్తి భావన జ్ఞాన బోధనలను తెలియజేసి ముందుగా రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఒక్కరికి రాఖీ కట్టి ఓం శాంతి నియమాల పట్టికను స్వీట్ అందజేయడం జరిగింది పూర్వ విద్యార్థులలో ఘనంగా సన్మానించారు ఈ రోజున ఎవరెవరు ఏ ఏ స్థాయిలో ఉన్నది తెలియజేస్తూ ఆనాడు చేసిన అల్లరి చిలిపి పనులను నెమరేసుకున్నారు అనంతరం తమ తోటి స్నేహితురాలు ప్రసన్నలక్ష్మి భర్త కర్నూలు జిల్లా వెటర్నరీ (జెడి) జాయింట్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ 40 సంవత్సరాల తర్వాత మీ కలయిక అపూర్వం అమోఘం ఇలాంటి కలయిక అరుదుగా జరుగుతూ ఉంటుంది ఈ కార్యక్రమాన్ని తమ భుజస్కందాలపై వేసుకొని అందరిని ఒకే వేదిక పైకి తీసుకువచ్చి ఈరోజు కలిసి వారి వారి జీవితంలో జరిగిన సంఘటనలను చేసినటువంటి పనులను తెలుసుకోవడం హార్షించదగ్గ విషయమని వారిని కొనియడడం జరిగింది అనంతరం ప్రసన్న లక్ష్మి మిత్రులకు బహుమానాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని


జాయింట్ డైరెక్టర్ రాజశేఖర్ సతీమణి ప్రసన్న లక్ష్మీ లను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

విజయవంతంగా జరిపిన వెంకటాద్రి రాంప్రసాద్ రాంబాబు దివాకర్ ఆదినారాయణ ప్రభాకర్ రెడ్డి ప్రసన్న లక్ష్మి ప్రవీణ్ కుమారి శశికళ నూర్జహాన్ అప్సర్ జాన్లను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక గురువులు గిరీష్ స్వామి రమేష్ రావు శ్రీనివాసులు మండల విద్యాధికారి అరవింద్ కుమార్ పూర్వ విద్యార్థులతో వారి మనోభావాలలో పాలుపంచుకొని మీ ఈ కలయిక అపూర్వమని అభినందించడం జరిగింది.

# గొల్ల నింగప్ప మృతి పార్టీకి తీరని లోటు

- పూల మాల వేసి నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షులు పాల బండ్ల శ్రీరాములు


నింగప్ప పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం జులై 19 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం ఎర్రడికేర గ్రామానికి చెందిన గొల్ల నింగప్ప ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న, బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పాల బండ్ల శ్రీరాములు ఆదివారం ఎర్రడికేర గ్రామంలోని మృతుని నివాసానికి వెళ్లి నింగప్ప పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు గారి తరపున, పార్టీ తరపున నింగప్ప కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

# APTF-1938 కళ్యాణదుర్గం జోన్ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం


ప్రారంభిస్తున్న సీనియర్ నాయకుడు బుటరీ వెంకటేశులు

**కళ్యాణదుర్గం, జూలై 20 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (APTF-1938) కళ్యాణదుర్గం జోన్ నూతన ప్రాంతీయ కార్యాలయాన్ని ఆదివారం సీనియర్ నాయకుడు బుటరీ వెంకటేశులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు వెంకటసుబ్బయ్య, శ్రీనివాస్ నాయక్, జోన్ అధ్యక్షుడు రవీంద్ర, ప్రధాన కార్యదర్శి హనుమప్పతో పాటు సీనియర్ నాయకులు అశోక్ నాయక్, సత్యప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కళ్యాణదుర్గం జోన్ పరిధిలోని కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, బెలుగుప్ప, కుందుర్పి, శెట్టూరు, కంబదూరు మండలాల ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ కార్యకర్తలకు ఈ ప్రాంతీయ కార్యాలయం సేవా కేంద్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జోన్ టెక్నికల్ బృందం అందుబాటులో ఉండి ఉపాధ్యాయులకు వృత్తిపరమైన సేవలను ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. ఇన్కమ్ ట్యాక్స్, ఈఫైలింగ్, హెల్త్ కార్డు, మెడికల్ బిల్లులు, పీఎఫ్, ఏపీజీఎల్ఐ, ప్రాన్ (శిశితివి), సీఎఫ్ఎంఎస్తో పాటు ఇతర వృత్తిపర సేవలకు సంబంధించిన సాంకేతిక సహాయాన్ని కార్యాలయం ద్వారా ఉచితంగా అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు మంజు, కృష్ణ, మహేష్, సోము, వన్నూరుస్వామి, మురళి, నాగరాజు, అక్కులన్న, ఎర్రిస్వామి తదితరులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ జ్యువెలరీ రంగానికి కొత్త ఊపు

IBJA రాష్ట్ర బోర్డు ఉపాధ్యక్షుడిగా కళ్యాణదుర్గం వాసి జయం విశ్వనాథ్ నియామకం
స్వర్ణకారులు, బంగారు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న జయం విశ్వనాథ్

**కళ్యాణదుర్గం, జూలై 20 ప్రభాతవార్త**


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డు ఉపాధ్యక్షుడిగా జయం విశ్వనాథ్.

ఆంధ్రప్రదేశ్ జ్యువెలరీ రంగానికి చెందిన స్వర్ణకారులు, ఆభరణాల వ్యాపారులకు శుభవార్త అందింది. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) రాష్ట్ర బోర్డు ఉపాధ్యక్షుడిగా కళ్యాణదుర్గానికి చెందిన ప్రముఖ ఆభరణాల వ్యాపారి, స్వర్ణ మందిర్ అధినేత శ్రీ జయం విశ్వనాథ్ నియమితులయ్యారు. దేశవ్యాప్తంగా బులియన్, జ్యువెలరీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థగా గుర్తింపు పొందిన ఐబీజేఏలో ఈ కీలక బాధ్యత దక్కడం పట్ల జిల్లావ్యాప్తంగా స్వర్ణకారులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2026 జూలై 18న అసోసియేషన్ గవర్నింగ్ బోర్డు తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. సంస్థ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా జారీ చేసిన నియామక ఉత్తర్వుల ద్వారా జయం విశ్వనాథ్ బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జయం విశ్వనాథ్ గత కొన్నేళ్లుగా జ్యువెలరీ రంగంలో విశేష అనుభవంతో పాటు వ్యాపార నైతిక విలువలను పాటిస్తూ స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించడం విశేషంగా భావిస్తున్నారు. రాష్ట్ర బోర్డు ఉపాధ్యక్షుడిగా ఆయన ఆంధ్రప్రదేశ్లోని స్వర్ణకారులు, బంగారు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నింగ్ బోర్డు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి సంక్షేమం, వ్యాపార అభివృద్ధి, నూతన విధానాల అమలు, ప్రభుత్వంతో సమన్వయం వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ సందర్భంగా జయం విశ్వనాథ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఐబీజేఏ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని స్వర్ణకారులు, ఆభరణాల వ్యాపారుల ప్రయోజనాల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఆయన నియామకాన్ని పురస్కరించుకుని కళ్యాణదుర్గం, అనంతపురం జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలువురు స్వర్ణకారుల సంఘాల ప్రతినిధులు, ఆభరణాల వ్యాపారులు, ప్రముఖులు అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో జ్యువెలరీ రంగం మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# సిమెంట్ రోడ్డు చీల్చుకుంటూ ఉబికి వస్తున్న తాగునీరు

: రోడ్డు దెబ్బతినే ప్రమాదం.. ప్రజారోగ్యంపై స్థానికుల ఆందోళ

**కనేకల్లు జూలై 19 ప్రభాతవార్త**


సిమెంట్ రోడ్డు నుండి పైకి వస్తున్న త్రాగునీరు

రకనేకల్ పట్టణంలోని శ్రీ కాలభైరవ దేవాలయం ముందుర సిమెంట్ రోడ్డు క్రింద ఉన్న తాగునీటి పైప్ లీక్ కావడంతో, రోడ్డు మధ్యలో నుంచి నీరు ఉబికి పైకివస్తోంది. గత ఆరు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పైప్ లీకేజీ కారణంగా నిరంతరం తాగునీరు వృథా అవుతుండటమే కాకుండా, నీరు రోడ్డుకింద చేరి సిమెంట్ రోడ్డు బలహీనపడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రోడ్డుకు గుంతలు పడటం, చివరకు రోడ్డు పగిలిపోవడం కూడా ఖాయమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, లీక్ అవుతున్న నీరు మురుగునీటితో కలిసే అవకాశం ఉండటంతో తాగునీటి స్వచ్ఛత దెబ్బతిని ప్రజలు వివిధ రకాల వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. తాగునీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ అధికారులపై ఉందని వారు గుర్తు చేస్తున్నారు. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి లీకేజీని వెంటనే మరమ్మతు చేసి, తాగునీటి వృథాను అరికట్టి, రోడ్డు దెబ్బతినకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మంత్రి సవిమంత్రి సవిత సమక్షంలో టీడీపీలో చేరిన 35 వైసీపీ కుటుంబాలు


టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న

**పెనుకొండ జూలై 19 ప్రభాతవార్త**

పెనుకొండ మండల పరిధిలోని మునిమడుగు గ్రామానికి చెందిన 35 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన కుటుంబాలు ఆదివారం మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవిత నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పెనుకొండ క్యాంపు కార్యాలయంలో టిడిపిలో చేరిన వారికి మంత్రి సవిత టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఆ అభివృద్ధిని చూసి అన్ని వర్గాల ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం గౌరవం, గుర్తింపు ఉంటుందని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ ఈశ్వర ప్రసాద్ ,టిడిపి నాయకులు అమ్మవారిపల్లి వాసుదేవరెడ్డి, చంద్రగిరి లక్ష్మీనారాయణ రెడ్డి, మనిమడుగు మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమిస్తే చట్టపర చర్యలు

- అర్బన్ సిఐ రామారావు

**గుత్తి, జూలై 19 ప్రభాతవార్త**

రవాణా శాఖ నిబంధనలు అతిక్రమించి వాహనాల నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని అర్బన్ సిఐ రామారావు హెచ్చరించారు. గుత్తి పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్, కొత్తపేట శివారు ప్రాంతాల్లో ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాహన చోదకులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

# నీట్ పరీక్షలో సత్తా చాటిన కంబదూరు విద్యార్థి

575 మార్కులతో మెరిసిన బెస్త శివకుమార్

**కంబదూరు, జూలై 19, ప్రభాతవార్త**


బెస్త శివకుమార్

కంబదూరు మండల కేంద్రానికి చెందిన బెస్త శివకుమార్ జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్ష నీట్-2026లో ప్రత్యేక ప్రతిభ కనబరిచాడు. కంబదూరుకు చెందిన బెస్త మారుతి ప్రసాద్ కుమారుడు శివకుమార్, మొత్తం 720 మార్కులకు గాను 575 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంక్ 20,396ను కైవసం చేసుకున్నాడు. అలాగే 98.95 పర్సంటైల్ సాధించి తన ప్రతిభను చాటాడు. ఇటీవల జాతీయ పరీక్షల సంస్థ ఎన్టీఏ విడుదల చేసిన నీట్-2026 ఫలితాల్లో ఈ విజయాన్ని నమోదు చేశాడు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి జాతీయ స్థాయి పరీక్షలో ఉత్తమ ఫలితం సాధించిన శివకుమార్ పై కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. కంబదూరు గ్రామానికి చెందిన విద్యార్థి ఈ స్థాయిలో ప్రతిభ కనబరచడం మండలానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

# రెండేళ్లుగా ఎదురుచూపులు ట్రాన్స్ఫార్మర్ సామగ్రి కోసం

దళిత మహిళా రైతు వన్నూరమ్మకు విద్యుత్ శాఖ నిర్లక్ష్యం..!
కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం శూన్యం అంటూ మహిళా రైతు ఆవేదన



సామాగ్రి లేక నిరుపయోగంగా ఉన్న ట్రాన్సుర్మర్


దళిత మహిళా రైతు గిత్త వన్నూరమ్మ

**శెట్టూరు జూలై 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని అయ్యగార్లపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళా రైతు గిత్త వన్నూరమ్మ గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్కు అవసరమైన సామగ్రి కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా నేటికీ పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిన విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. వ్యవసాయ బోరుకు సంబంధించిన ట్రాన్స్ ఫార్మర్కు అవసరమైన మెటీరియల్ అందించాలంటూ పలుమార్లు విద్యుత్ కార్యాలయానికి వెళ్లి తమ గోడును విన్నవించుకొన్నప్పటికీ అధికారులు స్పందించలేదని వన్నూరమ్మ తెలిపారు. ప్రతి సారి "త్వరలో ఇస్తాం" అనే హామీలతోనే కాలం గడిచిపోయిందని, కానీ సమస్య మాత్రం యథాతథంగా ఉందని ఆమె వాపోయారు. ట్రాన్స్ ఫార్మర్కు అవసరమైన సామగ్రి లేకపోవడంతో సాగునీటి సదుపాయం నిలిచిపోయి పంటల సాగు తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన తమ కుటుంబం ఆదాయం కోల్పోయి అప్పులపాలవుతోందని, ఒక దళిత మహిళా రైతుగా న్యాయం కోసం ఎన్నిసార్లు వేడుకున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామస్థులు కూడా విద్యుత్ శాఖ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని వన్నూరమ్మ సమస్యను పరిష్కరించాలని, ఆదివారం పత్రికా ప్రతినిధిని ఆశ్రయించిన వన్నూరమ్మ, తనకు వెంటనే ట్రాన్స్ ఫార్మర్కు అవసరమైన సామగ్రి అందించి వ్యవసాయానికి విద్యుత్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. రైతులకు అండగా ఉండాల్సిన వ్యవస్థే ఇలాంటి సమస్యలను సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉంచడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# వార్డులలో సమస్యలకు శాశ్వత పరిష్కారం

కూటమి నాయకులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సవిత


కూటమి నాయకులతో మంత్రి సవిత సమీక్ష సమావేశం

**పెనుకొండ, జూలై 19 ప్రభాతవార్త**

పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని పటిడిపి నాయకులతో మంత్రి సవిత తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ లో వార్డుల వారీగా నెలకొన్న సమస్యలు, ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ప్రతి వార్డు నాయకుడు ప్రజల్లో విస్తృతంగా పర్యటిస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గతంలో 18 మంది కౌన్సిలర్లు ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వ హయాంలో పెనుకొండలో అభివృద్ధి జరగలేదని నాయకులు మంత్రికి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే వార్డుల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. అయితే కొన్ని వార్డుల్లో ఇంకా తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి సవిత.. రూ.100 కోట్ల వ్యయంతో ఇంటింటికీ కొలాయి ద్వారా తాగునీరు అందించే పథకానికి ఇప్పటికే భూమిపూజ చేశామని, త్వరలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలో స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, రైల్వే స్టేషన్-కోనాపురం రహదారి, నారాయణమ్మ కాలనీ రోడ్డు వంటి కీలక అభివృద్ధి పనులను పూర్తి చేశామని తెలిపారు. అలాగే సోలార్ సీఎస్ఆర్ నిధులతో అంగన్వాడీ కేంద్రాలు, పార్కుల అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నామని వెల్లడించారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో 1,800 ఇళ్లను మంజూరు చేశామని, అర్హులందరికీ దశలవారీగా గృహాలు అందిస్తామని చెప్పారు. అదేవిధంగా 20 ఎకరాల్లో కొత్త లేఅవుట్ను అభివృద్ధి చేయనున్నట్లు, రూ.16 కోట్లతో ఎంఐజీ లేఅవుట్ పనులు కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు. మున్సిపాలిటీకి మరిన్ని సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అభివృద్ధి పనులకు వైసీపీ కౌన్సిలర్లు తీర్మానాలు ఇవ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని మంత్రి తెలిపారు. అవన్నీ అధిగమించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభు త్వం కట్టుబడి ఉందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 23 వార్డుల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి పెనుకొండ అభివృద్ధికి ప్రజలు మరింత బలం చేకూర్చాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. పెనుకొండ ప్రజలు గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి భారీ మెజారిటీ ఇచ్చారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టేలా మరింత అభివృద్ధి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షు లు శ్రీరాములు, 23ల వార్డుల ఇన్చార్జిలు, త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, ఎగువ గడ్డ, కృష్ణమూర్తి, కౌన్సిలర్లు గీత హనుమంతు, ఎస్ఎస్ గిరి, బండనూర్, హుజూర్, రియాజ్, బోయ నంజుండ, సోము, ప్రభంజన్ స్వామి, రమణమ్మ, చంద్రకాంతమ్మ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నివాసగృహాల మధ్య మురుగునీరు తొలగింపు

- రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్లు శుభ్రం


మురుగును తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

వార్త ప్రభావం

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త**

పట్టణంలోని 9వ వార్డు ఈశ్వరమ్మ గుడి వెనుక కాలనీలో గృహాల మధ్యకు చేరిన మురుగుతో కూడిన వర్షపునీటిని మేజర్ గ్రామ పంచాయతీ ఆదివారం శుభ్రం చేయించింది. ప్రధాన మురుగునీటి కాలువ చెత్తా చెదారంతో నిండిపోయి శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మురుగు మొత్తం ఈశ్వరమ్మ గుడికి వెళ్లే రోడ్డు, వెనుకవైపునగల కాలనీకు వెళ్లే రోడ్లు, ఇళ్ల మధ్యలోకి చేరడంతో ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ 'వార్త'లో ఆదివారం 'భారీ వర్షానికి నివాసగృహాల మధ్యలోకి మురుగునీరు..!' అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడింది. దీంతో పంచాయతీ ప్రత్యేక అధికారి బి.వి.రవిప్రసాద్, పరిపాలన అధికారి సయ్యద్ షమీర్ స్పందించారు. వారి ఆదేశాలతో మేస్త్రీలు పారిశుద్ధ్య కార్మికులను పురమాయించి మురుగును శుభ్రం చేయించారు. ప్రధాన మురుగునీటి కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగించి మురుగు ముందుకు పారేందుకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టారు. కాగా ఎప్పుడు భారీ వర్షం


దారిని శుభ్రం చేస్తున్న దృశ్యం


ఇబ్బందులు లేకుండా చేసిన దృశ్యం

కురిసినా మాకు ఇబ్బందులు తప్పడంలేదని అధికారులు కంటి తుడుపు చర్యలతో సరిపెట్టుకోకుండా మురుగునీరు, వర్షపునీరు కాలనీలో నిలువ ఉండకుండా శాశ్విత ప్రాతిపదిక చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# 140 మంది విద్యార్థులకు రూ.10 లక్షలు

నీట్ లో 564 మార్కుల ఇషాన్ కు మంత్రి ప్రశంస

**హిందూపురం జూలై 19 ప్రభాతవార్త**


కిషన్ అభినందిస్తున్న మంత్రి

ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పురస్కారాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మొత్తం 140 మంది విద్యార్థులకు రూ.10 లక్షలు అందజేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే పిఏ బాలాజీ హాజరయ్యారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జి ఆర్ హరినాథ్ కుమారుడు కిషన్ గౌడ్ నీట్ పరీక్షల్లో 564 మార్కులతో ఎంబీబీఎస్ సీటు సాధించడంపై మంత్రి సవితమ్మ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణప్ప, శేఖర్ గౌడ్, దేవేంద్రప్ప మొదలగువారు పాల్గొన్నారు.

# రైతుపై దాడి, మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం

- నాగేపల్లిలో పొలం వివాదం
- మిర్చి పంట తొలగింపునకు యత్నం

**లేపాక్షి, జూలై 19 ప్రభాతవార్త**

లేపాక్షి మండలం నాగేపల్లిలో ఆదివారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సుదీర్ఘకాలంగా నలుగుతున్న ఓ పొలం వివాదం చివరకు ఒక రైతుపై దాడి, అనంతరం ఆయన ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కోర్టు వివాదంలో ఉన్న భూమి : నాగేపల్లి పరిధిలోని ఒక భూమికి సంబంధించి ప్రస్తుతం న్యాయస్థానంలో సివిల్ దావా నడుస్తోంది. అయితే, సదరు వివాదాస్పద పొలంలో ఓ రైతు మిర్చి పంటను సాగు చేశారు. కాగా ఆదివారం కొందరు వ్యక్తులు ఆ పొలంలోకి ప్రవేశించి సాగులో ఉన్న మిర్చి పంటను బలవంతంగా తొలగించేందుకు ప్రయత్నించారు. రైతుపై ప్రత్యర్థుల దాడి : పంటను తొలగిస్తున్నారనే సమాచారంతో రైతు బోయ సురేష్ వెంటనే అక్కడికి చేరుకున్నాడు. పంటను నాశనం చేయవద్దని వారిని అడ్డుకున్నాడు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. ప్రత్యర్థులు ఏకమై రైతు సురేష్పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారని బాధితుడి కుటుంబసభ్యులు ఆరోపించారు. మనస్థాపంతో పురుగుల మందు తాగి : అందరి ముందూ జరిగిన ఈ దాడితో తీవ్ర మనస్థాపంతో అవమానానికి గురైన రైతు సురేష్ పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబసభ్యులు, స్థానికులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# రాజకీయ ప్రాబల్యం కోసమే జల రాజకీయాలు

- ఇంద్రావతి గ్రామ మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్


హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త**

వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పంటలను ఎండబెట్టిన వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఇప్పుడు తన రాజకీయ ప్రాబల్యం కోసం హంద్రీనీవా కాలువ యాత్ర అంటూ లైనింగ్ పనుల గురించి విమర్శిస్తూ జల రాజకీయాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఇంద్రావతి మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ రైతు విభాగం నాయకులు యర్రగుంట్ల వెంకటేష్ విమర్శించారు. గ్రామ టీడీపీ నాయకులు ఓబులేసు, సుధాకర్, దాసరి రవి, వడ్డే గోవిందు రైతులతో కలిసి ఆదివారం ఇంద్రావతి గ్రామంవద్ద హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022, 2023 సంవత్సరాల్లో వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న సమయంలో హంద్రీనీవా కాలువకు అర్థాంతరంగా నీటి సరఫరా నిలిచిపోతే అప్పటికే సాగులో ఉన్న వేలాది ఎకరాల్లోని మిరప, వేరుశెనగ, వరి పంటలు చేతికందడం ప్రశ్నార్థకంగా మారగా నీటిని విడుదల చేయాలని రైతులు రోడ్లెక్కి ఆందోళనలు చేస్తే అధికార బలాన్ని ఉపయోగించి మాజీ ఎమ్మెల్యే అడ్డుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీటిని విడుదల చేయించడంలో ఆయన ఘోరంగా విఫలమయ్యారన్నారు. నాడు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న పయ్యావుల కేశవ్ రైతులతో కలసి రోడ్డెక్కి ఆందోళనలు చేసి హంద్రీనీవాకు నీటిని సాధించి పంటలను కాపాడారన్నారు. కూటమి ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన హంద్రీనీవాకు 3వేల కోట్లు కేటాయించి 100 రోజుల్లో కాలువ వెడల్పు పనులను పూర్తి చేయించారన్నారు. తన ప్రాబల్యంను నిరూపించుకోవడానికి మాజీ ఎమ్మెల్యే అసవసరంగా నేడు యాత్రలు చేపట్టారని విమర్శించారు. ఎన్ని నీటి రాజకీయాలు చేసినా ఆయన్ను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు.

## ఏ.పి.పి.యస్.సి. గ్రూప్-2 ప్రిలిమనరీ 2026 ఉచిత శిక్షణ దరఖాస్తుకు గడువు పొడిగింపు

**అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త**

ఏ.పి.పి.యస్.సి. గ్రూప్-2 ప్రిలిమనరీ-2026 పరీక్షలకు అర్హులైన ఉమ్మడి అనంతపురము జిల్లాకు చెందిన బి.సి., యస్.సి., యస్.టి. అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరణ గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ఆంధ్రప్రదేశ్ బి.సీ. స్టడీ సర్కిల్, అనంతపురము సంచాలకులు ఖుష్బూ కొఠారి ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. అర్హులైన 100 మంది అభ్యర్థులకు రెండు నెలల పాటు ఉచిత శిక్షణతో పాటు ఉపకారవేతనము, స్టడీమెటీరియల్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులయొక్క ఎంపికవిధానం డిగ్రీలోవచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపి కాబడిన అభ్యర్థులకు ఈ నెల 30వతేదీనుండి ఉచితశిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏ.పి.పి.యస్.సి. గ్రూప్2 ప్రిలిమనరీ2026 దరఖాస్తు చేయు అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదవ తరగతి మరియు డిగ్రీ మార్కులిస్టులు, కుల ధృవీకరణపత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము (ఇటీవల జారీచేసినది) (తల్లిదండ్రుల వార్షిక అధాయము రూ.1,00,000/ లోపు మాత్రమే), ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఈ నెల 25వ తేదీ లోగా ఆంధ్రప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్, జిల్లా కలెక్టరు వారికార్యాలయము దగ్గర, పెన్నార్‌భవన్ ప్రక్కన, అనంతపురము కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయవలెను. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని, ఫోన్ నెంబర్లు 9550250770, 9704204905, 8309006875నందు సంప్రదించగలరని అనంతపురము బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు ఖుష్బూ కొఠారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బీజేపీ మండల కమిటీ సమావేశం



కల్లూరులో జరిగిన బీజేపీ మండల కమిటీ సమావేశంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

**గార్లదిన్నె,జులై 19,ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ గార్లదిన్నె మండల కమిటీ సమావేశం ఆదివారం మండల అధ్యక్షుడు చాణక్య అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ కమిటీల బలోపేతం, సభ్యత్వ నమోదు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.మండల ఇన్‌చార్జ్ కవితా శర్మ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శింగనమల మార్కెట్ యార్డు డైరెక్టర్ మిట్ట రాజా మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో జీవించండి

### జిల్లాలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



వన్ టౌన్ పోలీస్ స్టేషన్ రౌడీషీటర్లకు వార్నింగ్ ఇస్తున్న సిఐ వెంకటేశ్వర్లు

**అనంతపురం క్రైం, జూలై 19 ప్రభాతవార్త**

జిల్లాలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేపట్టి సత్ప్రవర్తనతో జీవించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు. పాత నేర పంథాకు స్వస్తి పలకాలన్నారు. లేదంటే చట్టం గట్టిగా పనిచేస్తుందని హెచ్చరించాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆదివారం వివిధ పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఉన్న రౌడీషీటర్లను ఆయా పోలీసు స్టేషన్లకు పిలిపించి సి.ఐ , ఎస్సైలు కౌన్సెలింగ్ చేపట్టారు. వీరి గత నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, స్థితిగతులపై ఆరా తీశారు. మీరు ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. పాత పంథా మళ్లీ పునరావృతమైతే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ రౌడీషీటర్ కదలికలపై లోతుగా నిఘా వేశామని తెలియజేశారు. హద్దు దాటి అల్లర్లు, అలజడులకు పాల్పడినా... చెడునడతతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా... నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేంక్షించబోమని గట్టిగా హెచ్చరించారు.

## నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

**అనంతపురం కలెక్టరేట్ జూలై 19 ప్రభాతవార్త**



ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారంకోసం నేడుఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా , తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. అలాగే సోలార్ ప్యాంటును పరిశీలించారు.సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు.తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979, నెల్లూరు: 08612320427, అన్నమయ్య: 9440817449 ,కడప: 08562242457, కర్నూలు: 7382614308 ,నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350 ,శ్రీసత్యసాయి జిల్లా 9963707847,ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గార్లదిన్నె విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డులు..

**గార్లదిన్నె, జూలై 19, ప్రభాతవార్త**

అనంతపురంలోని జేఎన్‌టీయూ ఆడిటోరియంలో నేడు నిర్వహించే రాష్ట్ర ప్రభుత్వ షైనింగ్ స్టార్ బహుమతి ప్రదానోత్సవంలో గార్లదిన్నె మండలానికి చెందిన ఐదుగురు పదో తరగతి విద్యార్థులు సత్కారం అందుకోనున్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మెడల్, ప్రశంసాపత్రం, రూ.20 వేల నగదు బహుమతి ప్రదానం చేయనుంది.సత్కారానికి ఎంపికైన విద్యార్థుల్లో ఆర్. హారిక (592 మార్కులు) - జెడ్పీహెచ్ఎస్ కల్లూరు, బి. అరవింద్ (581) - ఏపీఎంఎస్ గార్లదిన్నె, ఏ. కాత్యాయిని (575) - జెడ్పీహెచ్ఎస్ మర్తాడు, ఎం. అరుణ్ (566) - శ్రీ సరస్వతి విద్యానికేతన్ కల్లూరు, ఎం. చంద్రశేఖర్ రెడ్డి (557) - జెడ్పీహెచ్ఎస్ మర్తాడు ఉన్నారు.ఎంపికైన విద్యార్థులు కార్యక్రమానికి హాజరై గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా అవార్డులు స్వీకరించాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) తార చంద్రనాయక్ కోరారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## వర్షం కోసం గుమ్మేపల్లిలో బోనాల ఉత్సవం



వర్షం కోసం పూజలు చేస్తున్న దృశ్యం

**శింగనమల, జులై 19 ప్రభాతవార్త**

మండలపరిధిలోని గుమ్మేపల్లిగ్రామంలో ఆదివారం వర్షంకోసం గ్రామస్తులందరూ, గ్రామ దేవతలు, గంగమ్మ, సుంకలమ్మ, భయమ్మ స్వామి ఆలయంలో బోనాల ఉత్సవం నిర్వహించారు. ఆలయంలో మహిళలు సాంప్రదాయ బోనాలు సమర్పించి పంటలు భాగా పండాలని, వర్షాలు కురవాలని ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. రైతులు కష్టాలు తీరాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవార్లను వేడుకున్నారు. అనంతరం అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

## ఈనెల 22న నసనకోట ఎంజెపిలో ఇంటర్మీడియట్ క్లాసులు ప్రారంభం

- ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించనున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత
- ఎంజెపి గురుకుల పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత



హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



**రామగిరి, జులై 19 ప్రభాతవార్త**

రామగిరి మండలం నసనకోట ఎంజెపి గురుకుల బాలికల పాఠశాలలో ఈనెల 22వ తేదీన ఇంటర్మీడియట్ కళాశాల ప్రారంభం కానుంది. ఇప్పటికే ఇక్కడ ఇంటర్మీడియట్ కు అనుమతిస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడ్మిషన్ల ప్రక్రియ కూడా దాదాపుగా పూర్తయింది. ఈనెల 22వ తేదీ నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంజెపి గురుకుల పాఠశాలను పరిశీలించారు. అక్కడ ప్రతి విభాగాన్ని పరిశీలించి, అక్కడ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈనెల 22వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలో బాలికలకు ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్య అందించాలన్నది ఒక కలగా ఉండేదని ఈనెల 22వ తేదీన అది సాకారం కానుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిలో ఈ పూట వండిన భోజనం, కూరలను, పరిశుభ్రతను పరిశీలించారు, స్టోర్ రూమ్ లో కూరగాయల నాణ్యత, కిరాణా సరుకులు, వాటి కాల పరిమితిని పరిశీలించారు. పిల్లలకు భోజనంలో తాజా ఆకుకూరలు కూరగాయలను మాత్రమే వాడాలని, కాల పరిమితి పూర్తి అయిన కిరణా సరుకులను వాడవద్దని సూచించారు.

## ఇక్కడ పనిచేయలేం బాబోయ్...!

మొదటిపేజీ తరువాయి... అందజేయడం జరిగింది. మరికొన్ని రోజులు చూసి అప్పటికి రిలీవ్ చేయకపోతే మెడికల్ లీవ్ లో వెళ్లడానికి ఆలోచిస్తున్నట్లు సమాచారం. అలాగే సీనియర్ అసిస్టెంట్ దుర్గ కూడా మూడేళ్ల సర్వీస్ పూర్తి అయిందని కారణం చెబుతూ మనసులో మరొక బాధ పెట్టుకుని రిప్యాట్రేషన్ కోసం లెటర్ పెట్టుకోవడం జరిగింది. ఇలా మరికొందరు ఉద్యోగులు కూడా రిప్యాట్రేషన్ కోసం లెటర్ పెట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నప్పటికీ...తాజాగా లోకల్ ,నాన్ లోకల్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఎలాగైనా పక్క జిల్లాకు వెళ్లాల్సి వస్తుంది. అందువలన వారి ఆలోచనలను మార్చుకున్నట్లు సమాచారం. ఒకవేళ రిప్యాట్రేషన్ కోసం లెటర్లు పెట్టుకున్న వారిని వెంటనే రిలీవ్ చేస్తే.... వారి స్థానంలో ఇతరులు సమగ్రశిక్షకు రావడానికి ఆసక్తి చూపడం లేదని సమాచారం. అయితే దీనిపై సమగ్రశిక్ష ఎస్పిడి, జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్రశిక్ష జిల్లా కార్యాలయంలో ఉద్యోగులు, సెక్టోరియల్స్ కు పనిచేయడానికి మంచి వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని పలురు ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

## పోలీస్ స్టేషన్ నుంచి పరారైన దొంగ

- గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

**కదిరి, జులై 19 ప్రభాతవార్త**

ఓ చోరీ కేసులో నిందితుడిగా ఉన్న నరసింహులు అనే దొంగ పోలీసుస్టేషన్ నుంచి పారిపోయిన సంఘటన ఆదివారం కదిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు మేరకు ఈ నెల 9వ తారీఖున పట్టణంలోని శివాలయంలో హుండీ పగలగొట్టి దొంగలించాడు. చోరీచేసిన నరసింహులు పోలీసులు అదుపులో తీసుకున్నారు. అయితే పోలీసులు అదుపులో ఉన్న దొంగ బేడీలతో సహా అర్ధరాత్రి పోలీసుల కళ్ళు కప్పి పరారయ్యాడు. నిందితుడు తప్పించుకోవడంతో పోలీసుల అప్రమత్తమై గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పోలీస్‌స్టేషన్ నుంచి చోరీ నిందితుడు పారిపోవడంతో ఉన్నత అధికారులు విచారణ వేగవంతంగా చేపట్టారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న సిబ్బందిపై కూడా క్రమశిక్షణ చర్యలు చేపడుతున్నట్లు ఆ శాఖ వర్గాల ద్వారా సమాచారం.

## శాస్త్రోక్తంగా పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి అంత్యక్రియలు

మొదటిపేజీ తరువాయి...



సమాధిలో ఉన్న పీఠాధిపతి చెన్నబసవరాజేంద్రస్వామికు హారతి ఇస్తున్న ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, పాల్తూరు ఎస్ఐలు జనార్ధననాయుడు, ఖాజాహుసేన్, నాగస్వామి, మురహరి పదుల సంఖ్యలో పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

**కన్నీళ్లు పెట్టుకొంటూ గురువుకు వీడ్కోలు పలికిన గజలక్ష్మి :** పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామికు గజలక్ష్మి (మఠం ఏనుగు) కనీళ్లు పెట్టుకొంటూ బిగ్గరగా అరుస్తూ మెడలో పూలదండవేసి కడసారి వీడ్కోలు పలకడం అందరినీ కలిచివేసింది. పీఠాధిపతి శివైక్యం చెందిన తరువాత గజలక్ష్మిను టుంకూరు నుండి ఉరవకొండ మూల మఠానికి తీసుకురాగా భక్తుల సందర్శనార్థం ఉంచిన పీఠాధిపతి పార్థీవ దేహాన్ని చూసి మూగగా రోధించిన గజలక్ష్మి పెద్దగా అరుస్తూ తొండం ఎత్తి అభివాదం చేయడం అందరిచేత కంటతడి పెట్టించింది. అంతిమ యాత్ర అనంతరం పీఠాధిపతిను సమాధివద్దకు తీసుకెళుతున్న సమయంలో పార్థీవదేహానికి గజలక్ష్మి పూలమాలవేసి అభివాదం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలిచ్చిన భక్తులు :** పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామిను దర్శించుకొని కడసారి వీడ్కోలు పలకడానికిగాను రాష్ట్ర నలుమూలలతోపాటు కర్నాటక ప్రాంతం నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అంతిమ యాత్రతోపాటు అంతిమ సంస్కారాల్లోనూ పాల్గొని పూలమాలలువేసి, పూలజల్లు కురిపిస్తూ వీడ్కోలు పలికారు. అంతిమ సంస్కారాలు ప్రారంభంకాగానే భక్తులు వేలాదిగా పూర్వ పీఠాధిపతుల గద్దెలున్న ప్రదేశంలోకి చొచ్చుకురావడానికి యత్నించగా పోలీసులు వారిని అతికష్టంమీద నిలువరించారు. అంతిమ సంస్కారాలు, ఆచార వ్యవహారాలు కొనసాగుతున్నంతసేపు ఒక్కొక్కరిగా భక్తులు స్వామీజీను దర్శించుకోవడానికి అవకాశం కల్పించారు.

## హంద్రీనీవాను అడ్డుపెట్టుకొని కూటమి నేతల భారీ దోపిడి..!

- హంద్రీనీవా కాలువ పరిశీలన యాత్రలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - నిజంగా పనులు చేసుంటే అదనంగా ఎన్ని నీళ్లు తెచ్చారని ప్రశ్న



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త**

హంద్రీనీవాను అడ్డుపెట్టుకొని టీడీపీ కూటమి నేతలు భారీ దోపిడి చేశారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ఆరోపించారు. గ్రేటర్ రాయలసీమ సాగునీటి



హక్కుల కోసం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల క్షేత్ర పరిశీలనలో భాగంగా ఆదివారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం చోళసముద్రం గ్రామంవద్ద హంద్రీనీవా ప్రధాన కాలువను ఆయను పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన ట్రాస్క్‌ఫోర్స్ కమిటీ అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ నార్పల సత్యనారాయణరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపీ రంగయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టు చేపట్టారన్నారు. హంద్రీనీవా కాలువలో పారే ప్రతి నీటి బొట్టులో కూడా ఆయనే కనిపిస్తున్నారన్నారు. అయితే రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం హంద్రీనీవాను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి హంద్రీనీవా కాలువను 6500 క్యూసెక్కుల సామర్థ్యానికి వెడల్పు చేయాలని నిర్ణయించి టెండర్లు కూడా ఖరారుకాగా ఎన్నికలు రావడంతో పనులు నిలచిపోయాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 3వేల కోట్ల రూపాయలతో చేపట్టిన హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు తూతూమంత్రంగా లైనింగ్ పనులు నాశిరకంగా జరిగాయని వాపోయారు. లైనింగ్ పనులకు 950 కోట్లతో టెండర్లు పిలిచి 192 కోట్ల ఎక్సెస్‌కు టెండర్ ఖరారు చేసి దోపిడికి తెరలేపారన్నారు. టీడీపీ ప్రభుత్వం నిజంగా కాలువలో పనులు చేసి ఉంటే హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా అదనంగా ఎన్ని నీళ్ల తెచ్చారో చెప్పాలని వై.విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజాభిమానం కోల్పోయిన వైసీపీ నాయకులు

### రాజకీయ ఉనికి కోసం తాపత్రయ పడుతున్నారు

### టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మండల కన్వీనర్




విలేఖరులతో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మండల కన్వీనర్ సునీల్

**బెలుగుప్ప జూలై 19ప్రభాత వార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో టీడీపీ కార్యాలయం పత్రిక విలేఖరులతో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మండల కన్వీనర్ సునీల్ మాట్లాడుతూ ఐదేళ్లపాటు హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వైసిపి ఇప్పుడు హంద్రీనీవా కాలువ పరిశీలన పేరుతో రాజకీయ గ్రామాలకు తెర లేపడం ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నమేనని ఆరోపించారు 2014 19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు వేగంగా సాగాయి అన్నారు 2019 నాటికి దాదాపు 30 శాతం పనులు పూర్తి అయ్యాయని గుర్తు చేశారు అయితే అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం వాటిని అర్ధాంతరంగా నిలిపివేసి కాలువ పురోగతిని పూర్తిగా దెబ్బతీసిందని ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి తన పాలనలో హంద్రీనీవాకు 500 కోట్లు కూడా ఖర్చు చేయలేదని వారు విమర్శించారు కాలువకు 6000 క్యూసెక్కు లకు విస్తరిస్తామని సమాంతరంగా మరో కాలువ నిర్మిస్తామని నమ్మబలికి అధికారంలో ఉన్నన్ని రోజులు విస్తరణ ఉసెత్తకుండా జిల్లా ప్రజానీకాన్ని నిలువుగా మోసగించిన జగన్ రెడ్డిని వైసీపీ ప్రజా ప్రతినిధులు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు విస్తీర్ణ పనులను నిలుపవేసి హంద్రీనీవాకు గమ్పెడు మట్టి నీకూడా వైసిపి నాయకులకు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు అని వ్యాఖ్యానించారు అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోపు హంద్రీనీవావిస్తీర్ణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయగలేగామని తెలిపారు అనంతపురం జిల్లా రైతులు ప్రజల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మా ఇంటికి ఉన్న చిత్తశుద్ధికి హంద్రీనీవా పనులే నిదర్శనం అని పేర్కొన్నారు గత ఏడాదరికార్డు స్థాయిలో 60 టీఎంసీలకు పైగా నీటిని తీసుకురావడం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఘనవిజయమా అని స్పష్టం చేశారు నెల్లూరులో జరిగిన వైసీపీ రౌండ్ టేబుల్ సమావేశంలో స్వయానా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు సొంత పార్టీ అంతర్గత సమావేశాల్లో వాస్తవాలను మాట్లాడితేనే ప్రజలు ను తప్పుదావు పట్టించేందుకు జిల్లా వైసీపీ నాయకులు హంద్రీనీవాపరిశీలన పేరుతో సరికొత్త డ్రా మాలకు తెర లేపారని దుయ్యబట్టారు భవిష్యత్తులో వైసిపి అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని మళ్లీ చంద్రబాబు నాయుడు నాయకత్వానికే ప్రజలు పట్టం కడతారన్నది రేపటి సత్యమని జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రామ్మోహన్ చౌదరి వెంకటరెడ్డి రమేష్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **GUJJULA HEPSHIBHA** D/o Gujjula Madhavaiah, R/at 2-45, Ankampalli Village, Beluguppa Mandal Anantapur Dist, Andhra Pradesh - 515741, I Changed my Name from **GUJJALA YAKSHIBHA** (Old Name) to **GUJJULA HEPSHIBHA**. Henceforth, I will be Known as **GUJJULA HEPSHIBHA** (New Name)

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

RASMECC-61058, 2వ అంతస్తు, జాడియో షాపింగ్ మాల్ పైన, కళ్యాణదుర్గం రోడ్, అనంతపురము.

**సవరణ**

రుణగ్రహీత శ్రీమతి సుధా వసుధారాణి, A/c No: 42171714019 మారుతి సుజుకి ERTIGA SMART HYBRID ZXI+ ఇ-వేలం ప్రకటనలో రిజర్వు ధర రూ. 7,90,000/- మరియు శ్రీమతి సుధా ఉమా మహేశ్వర రావు, A/c No: 42095977040 మారుతి సుజుకి Fronx Turbo ఇ-వేలం ప్రకటనలో రిజర్వు ధర రూ. 7,00,000/- వేలం ప్రకటనకు సంబంధించి వాటి రిజర్వు ధర రూ.7,90,000/- + Applicable GST మరియు రిజర్వు ధర రూ. 7,00,000/- + Applicable GSTగా చదువ కొనగలరు. ఇతర సమాచారం యధాతధంగా.

తేది: 18-07-2026 స్థలం: అనంతపురము

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, అనంతపురము.

# లైనింగ్‌తో రైతుల ఆశలకు గండి కొట్టారు





పాదయాత్రకు హాజరైన పార్టీ నేతలు ,పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు

మొదటిపేజీ తరువాయి... జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా హంద్రీనీవాను నిర్వీర్యం చేసేందుకు





కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ఏదో చేస్తారని నమ్మితే మోసపోవడం గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొస్తే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే వాటిని ఆపించారని విమర్శించారు. తెలంగాణతోపాటు కర్ణాటక రాష్ట్రాలు అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తున్నా చంద్రబాబునాయుడు పట్టించు కోవడం లేదని విమర్శించారు. టిడిపితో రాయలసీమ తీవ్రంగా నష్టపోతోందన్నారు. వైసిపి ప్రాజెక్టుల కోసం చేపడుతున్న ఉద్యమాలకు ప్రజలు చేయూత నివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎస్‌వి.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ద్రోహి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో సీఎంగా ఉండి కేసుల భయంతో రాత్రికి రాత్రి పారిపోయి వచ్చారని విమర్శించారు. కమీషన్ల కోసమే హంద్రీనీవా లైనింగ్ పనులు చేశారని, ముట్టుకుంటేనే లైనింగ్ ఊడిపోయే విధంగా నాసిరకంగా పనులు జరిగాయని ఆయన విమర్శించారు. లక్షల కోట్లు అమరావతిలో పెడుతున్నారని రాయలసీమ ప్రాజెక్టులపై ఆ శ్రద్ధ ఎందుకు చూపడం లేదని విమర్శించారు. రాయలసీమ పౌరుషం కక్షలు, కార్పణ్యాలకు కాకుండా పిల్లల భవిష్యత్తు కోసం, ప్రాజెక్టుల కోసం పౌరుషం చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ.. హంద్రీనీవా ప్రాజెక్టు లైనింగ్‌లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు కాలువ లైనింగ్ పనులు జరిగి ఉంటే సంవృద్ధిగా కృష్ణ జలాలు ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. నార్పల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టు కోసం టాస్క్‌ఫోర్స్ కోసం ప్రత్యేక కార్యచరణతో ముందుకు పోతోందన్నారు. రాయలసీమ ప్రాజెక్టుల కోసం రానున్న రోజుల్లో రాయలసీమ వ్యాప్తంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రైతుల నుంచి లైనింగ్ వల్ల జరిగిన నష్టాన్ని పార్టీ ముఖ్య నేతలు అడిగి తెలుసుకున్నారు. హంద్రీనీవా ద్వారా భూ గర్భ జలాలు గతంలో పెరిగేవని, లైనింగ్ చేపట్టడం వల్ల చుక్క నీరు కూడా బూమిలో ఇంకక పోవడం వల్ల బోర్లు అడుగంటి పంటలు పండించ లేని పరిస్థితి ఏర్పడుతోందని రైతులు వైసిపి నేతల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పాదయాత్రలో పెద్ద ఎత్తున ముఖ్య నేతలు, పార్టీ శ్రేణులతోపాటు రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## రాయదుర్గంకు పీఏబీఆర్ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా

# నీటి సరఫరాకు డీపీఆర్ సిద్ధం చేయండి

### అధికారులకు ఎమ్మెల్యే కాలవ ఆదేశం



అధికారులు తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**రాయదుర్గం జూలై 19 ప్రభాతవార్త**

రాయదుర్గం పట్టణానికి పీఏబీఆర్ ప్రాజెక్టు నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా ముడి నీటిని సరఫరా చేసే ప్రతిపాదనపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులను రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. అనంతపురంలోని తన నివాసంలో ఆదివారం పబ్లిక్ హెల్త్ఇఎన్‌సి ప్రభాకర్ రావు సమక్షంలో పబ్లిక్‌హెల్త్‌విభాగం, రాయదుర్గం మున్సిపల్ అధికారుల తో ప్రత్యేకసమీక్ష నిర్వహించారు. రాయదుర్గం పట్టణం లో పెరుగుతున్న తాగునీటిఅవసరాల అంశంపై ఎమ్మెల్యే విస్తృతంగా చర్చించారు. 15సంవత్సరాలక్రితం రూపొం దించిన తాగునీటి పథకం ద్వారా ప్రస్తుత అవసరాలకు సరిపడినంత నీరు అందడం లేదని వివరించారు. ఈ నేపథ్యంలో తాగునీటి విస్తరణ లో భాగంగా అమృత్-2 పథకంకింద ప్రభుత్వం రూ.78కోట్లను మంజూరు చేసిం దన్నారు. ఆ నిధులతో నాలుగు ప్రాంతాల్లో రక్షిత తాగునీటి ట్యాంకులతో పాటు 56 కిలోమీటర్ల ప్రధాన పైప్ లైన్, అదనంగా 8 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో నీటి శుద్ధి ప్లాంట్, 6వేల కొత్తకొళ్ళాయికనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించామ న్నా రు. ప్రస్తుతం కనేకల్లు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి పైప్‌లైన్ ద్వారా రాయదుర్గం సమీపంలోని నీటి శుద్ధి ప్లాంట్ కు ముడి నీటిని తరలించి, అక్కడి నుంచి శుద్ధిచేసిననీటిని ఓవర్‌హెడ్ ట్యాంకులద్వారా ఇంటింటికీ సరఫ రా చేస్తున్నట్లు వివరించారు. తాగు నీటి విస్తరణలో భాగంగా అమృ త్-2 మరో 8 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఆధునిక నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా రోజుకు మొత్తం 19 మిలియన్ లీటర్ల శుద్ధి నీటిని పట్టణ ప్రజలకు అందించే ఏర్పాట్లు జరుగుతున్నా యని తెలిపారు. అయితే ప్రస్తుతం లభిస్తున్న ముడి నీరు భవిష్యత్ అవసరాలకు సరిపోదని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పీఏబీఆర్ ప్రాజెక్టు నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా ఏడాది పొడవునా తగిన ముడి నీరు అందించేలా సమగ్ర సర్వే నిర్వహించి డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈఎన్ సి స్పందిస్తూ... సాంకేతిక సిబ్బందితో వీలైనంత త్వరగా సమగ్ర సర్వే చేయించి డీపీఆర్ రూపొందిస్తామన్నారు. అనంతరం ఏ పథకం కింద నిధులు సమకూర్చాలన్న అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తాగునీటి సరఫరా విస్తరణకు ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమైనందున త్వరితగతిన సర్వే చేయించి రిపోర్టు సమర్పించేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రాయదుర్గం పట్టణ ప్రజలకు రాబోయే రెండు దశాబ్దాల పాటు తాగునీటి సమస్యకు ఈ పథకంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ విభాగం సూపరిండెంట్ ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డి, రాయదుర్గం మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ డి ఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ సేవలను అన్ని ప్రాంతాలకు అందిస్తాం

### ఎంపీ, ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీ



బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ భూమి పూజ చేస్తున్న దృశ్యం

**అమరాపురం జూలై 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వి. అగ్రహారం, గునేహళ్లి, అలదపల్లి, కడతదహళ్లి గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ టవర్లను ఏర్పాటు చేయడానికి భూమి పూజ కార్యక్రమాన్ని హిందూపురం ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సేవలను మారుమూల ప్రాంతాలకు విస్తృతంగా అందించాలనే లక్ష్యంతో టవర్లను ఏర్పాటు చేసినట్లు వారుపేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా 60 టవర్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు త్వరలో వీటిని కూడా పూర్తి చేస్తామని ఎంపీ పార్థసారథి తెలిపారు. వి.అగ్రహారం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం గ్రామంలో సమస్యలను తెలుసుకోవడానికి పర్యటించారు. వివన్ నర్సరీ మల్బరీ మొక్కలు ఏర్పాటు సిద్ధం చేస్తున్న మల్బరీ కటింగ్ పరిశీలించి వారు కూడా వాటిని కట్ చేసి రైతులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో రామారావు, బిఎస్ఎన్ఎల్ అధికారి అబ్బాస్, నాయకులుమండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండోఅధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, బిఎస్ఎన్ఎల్ గుత్తేదారుడు రామ్మూర్తి, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్,మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్, మాజీ సర్పంచ్ ధనుంజయ, పార్లమెంట్ తెలుగు ఉపాధ్యక్షుడు రఘు, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, సప్లయర్ రఘు, డీలర్లు తిప్పేస్వామి, స్టూడియో హనుమంతు, రమేష్, ఉమేష్, బిఎస్ నాగరాజ్, చంద్రశేఖర్ గౌడ్,మాజీ ఎంపీపీ రామిరెడ్డి, దయానంద్, ఉమేష్, కుమార్ స్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, మాజీ ఎంపిటిసి శివకుమార్ , శివన్న,పంచాయతీ కన్వీనర్ చంద్రనాయక్, పరమేశ్వరప్ప, ఎఫ్ ఏ నాగరాజు, జడ్పిటిసి పి ఆర్ మూర్తి, మాజీ సర్పంచులు పాండురంగప్ప, చంద్రప్ప, ఏంజరప్ప,రామకృష్ణ, ముద్ద రాజు,జనసేన మండల నాయకుడు అనిల్, మాజీ చెరువు సంఘం అధ్యక్షుడు హనుమంతరాయ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విరుపాక్ష, డైరెక్టర్ దాదా పీర్, మాజీ సర్పంచులు ప్రకాష్ ,హనుమంతరాయ, ఆలయకమిటీ చైర్మన్ కరేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వీకే ఆదినారాయణరెడ్డి స్ఫూర్తితో పనిచేద్దాం

**మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులంతా ఒక వేదిక మీదకు వద్దాం**

**అనంత లో వీకే ఆదినారాయణ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేద్దాం**

**కమ్యూనిస్టు యోధుడు వీకే వర్ధంతి సందర్భంగా మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకుల నిర్ణయం**



సమావేశంలో మాట్లాడుతున్న వి.కే రంగారెడ్డి

**అనంతపురం, జులై 19, (ప్రభాతవార్త బ్యూరో)**

ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్టు పార్టీ రూపకర్తల్లో ఒకరైన వీకే ఆదినారాయణ రెడ్డి స్ఫూర్తితో , ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు నిర్ణయం తీసుకు న్నారు. అనంతపురం నగరం లో వీకే ఆదినారాయణ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివా రం పెద్ద ఎత్తున నిర్వహించా రు. వికె భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మాజీ ఏఐఎస్ఎఫ్ నాయ కులు హాజరయ్యారు. వీకే రంగారెడ్డి ,తిరుపతయ్య ఇతర నాయకుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు. వీకే ఆదినారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీకే తో వారికున్న సాన్నిహిత్యాన్ని , పార్టీకోసం, ప్రజలకోసం నీతి నిజాయి తీతోచేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భం గా మాజీ ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు వి. కే.రంగారెడ్డి, వై.మధుసూదనరెడ్డి, తిరుపతయ్య,మల్లి కార్జున మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత, విలువలు అన్న పదాలు వీకే ఆదినారాయణ రెడ్డి నుంచి వచ్చాయా అన్న విధంగా ఆయన ఉండేవారన్నారు. కమ్యూనిస్టు పార్టీ రూపకర్తల్లో ఒకరిగా ఉంటూ జీవితం మొత్తం అదే సిద్ధాంతాలతో ఆయన జీవించారన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో కూడా తన వంతు పాత్ర పోషించారన్నా రు. శాసనసభ్యునిగా కూడా పనిచేసి ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. ఫ్యాక్షనిజానికి వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ నిలిచే ఉంటాయన్నారు. కొన్ని సందర్భాల్లో ముఠా కక్ష నేతల వ్యవహార శైలి వల్ల భయానక వాతావరణం ఏర్పడినప్పుడు వీకే గట్టిగా స్పందించిన తీరు ఎప్పుడూ గుర్తు ఉంటుందన్నా రు. కరవు నివారణ కోసం రైతుల పక్షాన ఆయన నిలబడి న తీరు మరే నాయకుడికి సాటి రావన్నారు. మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులంతా వికే ఆదినారాయణ రెడ్డి స్ఫూర్తితో ఒక్కటవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే వివిధ రంగాల్లో వివిధ పార్టీ ల్లో స్థిరపడిన వారంతా రాజకీయాలకతీతంగా ఒక్కటై ముందుకు నడవాలని నిర్ణయించుకున్నారు. మరోసారి మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులంతా కలిసి ఒక కార్యాచరణ రూపొందించాలని.. నిర్ణయం తీసుకున్నారు. వి.కే. ఆదినారాయణ రెడ్డి జిల్లాకు చేసిన సేవలకు గుర్తింపుగా అనంతపురంలో వి.కే .విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన సన్నాహాలు చేయాలని సమావే శంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు దస్తగిరి, లీలాధర్, రామచం ద్రారెడ్డి,,రాయదుర్గం రామాంజనేయులు, సూర్యనా రాయణ, శంకర్ రెడ్డి, నిర్మల, వీకే రాధా,శంకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, శేషాద్రి , గోవిందరెడ్డి, విశ్వనాథ రెడ్డి,రాము, పలువురు సీనియర్ పాత్రికేయులు,తదితర మాజీ ఏ ఐ ఎస్ ఎస్ నాయకులు పాల్గొని స్వాతంత్ర సమరయోధుడు, దివంగత సిపిఐ సీనియర్ నేత వీ.కే ఆదినారాయణ రెడ్డి ఆశయ సాధన కోసం తమ వంతు కృషి చేస్తామని తమ ప్రసంగాల్లో వివరించారు.

## మంత్రి సవిత సమక్షంలో టీడీపీలో చేరిన 35 వైసీపీ కుటుంబాలు



టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ జులై 19 ప్రభాతవార్త**

పెనుకొండ మండల పరిధిలోని మునిమడుగు గ్రామానికి చెందిన 35 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబాలు ఆదివారం మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవిత నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.పెనుకొండ క్యాంపు కార్యాలయంలో టిడిపిలో చేరిన వారికి మంత్రి సవిత టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన, అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ఆ అభివృద్ధిని చూసి అన్ని వర్గాల ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని తెలిపారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం గౌరవం, గుర్తింపు ఉంటుందని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ ఈశ్వర ప్రసాద్ ,టిడిపి నాయకులు అమ్మవారిపల్లి వాసుదేవరెడ్డి, చంద్రగిరి లక్ష్మీనారాయణ రెడ్డి, మనిమడుగు మల్లికార్జున,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**- నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ పి ఓ.ఆనంద్**



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ జులై 19 ప్రభాతవార్త**

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## కల్లూరు గ్రామానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**గార్లదిన్నె, జులై 19, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తన క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామపంచాయతీ పరిధికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.4.85 లక్షలకు పైగా ఆర్థిక సాయం మంజూరైంది.అంగజాల నల్లప్పకు రూ.2,52,570, లక్ష్మీ నరసమ్మకు రూ.1,26,006, అక్షింతల నారాయణస్వామికి రూ.40,350, గద్దల లోకేష్‌కు రూ.25,943, బి. యోగేశ్వర్‌కు రూ.40,350 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

## ఎస్ఐఆర్‌కు మరో 5రోజులు మాత్రమే గడువు ఉంది

**- ఎన్యుమరేషన్ ఫామ్ లు బిఎల్‌ఓలకు అందజేసేలా చూడండి**

**- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**- కొత్త ఓటర్లను కూడా నమోదు చేసుకునేలా చూడాలని సూచన**

**రామగిరి, జులై 19 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎస్ఐఆర్‌కు మరో 5రోజులు మాత్రమే గడువు ఉందని.. ఇంకాఎన్యుమరేషన్ ఫామ్ లు బిఎల్‌ఓలకు అందజేయకపోతే.. పార్టీ శ్రేణులు చొరవతీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత ఆదేశించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎస్ఐఆర్ పై సమీక్ష చేశారు. పార్టీ శ్రేణులతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫామ్‌లు ఎవరెవరు అందజేయలేదన్నది బిఎల్‌ఏలు ఇంటింటా వెళ్లి మరోసారి పరిశీలించాలన్నారు. మ్యాపింగ్ కాని ఓట్లు, చనిపోయిన ఓట్లు, డబల్ ఓట్లు, డూప్లికేట్ మరియు షిఫ్టింగ్ ఓట్ల వివరాలు పోలింగ్ బూత్‌ల వారిగా బిఎల్‌ఏ లకు అందజేశామన్నారు. వాటిని పరిశీలించి ఇంకా మిగిలి ఉన్న వారితో ఎన్యూమరేషన్ ఫామ్‌లు ఇప్పించేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా 17 సంవత్సరాలు పూర్తి చేసుకొని.. 18సంవత్సరాల వయసు ఉన్న వారిని కొత్త ఓటర్లుగా చేర్చే బాధ్యత తీసుకోవాలన్నారు. బిఎల్‌ఏలు ఈ 5రోజులపాటు అప్రమత్తంగా ఉంటూ మరోసారి డోర్ టు డోర్ వెళ్లాలని సూచించారు. క్లస్టర్, యూనిట్, మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు దీనిని పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# అతను జగన్ మామయ్య కాదు.. తుగ్లక్ మామయ్య.. ఎమ్మెల్యే దగ్గుపాటి..

**- ఎస్సీ హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులతో మమేకమవుతూ సమస్యలు తెలుసుకున్న దగ్గుపాటి**

**- విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన కిట్లను అందజేసిన దగ్గుపాటి..**



విద్యార్థులకు కిట్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త**

పిచ్చి తుగ్లక్ విధానాలతో విద్యార్థి లోకంలో జగన్.. తుగ్లక్ మామయ్యగా ముద్ర వేసుకున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహం సమీపంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఎస్సీ, బిసి హాస్టల్ విదార్థిని, విద్యార్థులతో మమేకమవుతూ గడిపారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన సామాగ్రిని ఆయన అందజేశారు. ఇందులో స్కూల్ యూనిఫామ్, నైట్ డ్రెస్, స్పోర్ట్స్ షూ, ట్రంకు పెట్టెలు, భోజనం ప్లేట్లు వంటివి ఉన్నాయి. ముందుగా వసతి గృహానికి వచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటికి విద్యార్థులు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వసతి గృహాన్ని మొత్తం ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మమేకమవుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జగన్ రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. దాని ఫలితంగా ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు పోటీ ఏర్పడిందన్నారు. విద్యార్థులకు అందించే పుస్తకాలు, బ్యాగులు, చివరకు బెల్టుల మీద కూడా జగన్ రెడ్డి ఫోటోలు వేయించుకొని పిచ్చి తుగ్లక్ తరహాలో వ్యవహరించారన్నారు. దాని ఫలితంగా విద్యార్థులు ఆయన్ని తుగ్లక్ మామయ్య అని పిలుస్తున్నారన్నారు. పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్న ఉద్దేశంతో మంత్రి నారా లోకేష్ ఇప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ వంటి మహనీయుల ఫోటోలుతో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్నారన్నారు. గతంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో దొడ్డు బియ్యం ఉంటే ఇప్పుడు సన్న బియ్యంతో భోజనం అందజేస్తున్నారన్నారు. అంతేకాకుండా గత ఏడాది 63 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం కింద పదివేల కోట్ల రూపాయలు అందజేస్తే.. ఈ ఏడాది 64 లక్షల మందికి పదివేల కోట్లకు పైగా తల్లికి వందనం నిధులు ఈనెల 22వ తేదీన విడుదల చేయనున్నారని చెప్పారు. విద్యాశాఖలో ఆయన తెచ్చిన మార్పులు దేశంలోని ఆదర్శంగా నిలుస్తున్నాయని దగ్గుపాటి అన్నారు. అనంతపురం నగరంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పాఠశాలలను ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు. దీనివలన 90 మంది ఉపాధ్యాయులు అదనంగా అనంతపురం నగరానికి వచ్చారని తెలిపారు. విద్యావ్యవస్థలో రానున్న రోజుల్లో మరిన్ని మార్పులు చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ భవన్ సాయిబాబా దేవాలయ అధ్యక్షుడు వైకుంఠం జయచంద్ర చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, మాజీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ లు పొట్లూరి కేశవ నాయుడు, సాకే లక్ష్మీనరసింహ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, టిడిపి నాయకులు సింగవరం రవి, వెంకట సుబ్బన్న, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట

**- విద్యార్థులకు కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట**



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, జులై 19 ప్రభాతవార్త**

పేద విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల, సాంఘీక, సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద విద్యార్థులకు విద్య దూరం కాకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలలో, సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు కార్పోరేషన్ స్థాయిలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు, స్వెట్టర్లతో కూడిన కిట్లను పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓలు ఫామిదా, ప్రసన్న, లక్ష్మిలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ కమ్యూనిటీ హాల్ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం

**- జివిఆర్ బలిజ కులస్తుల ఉచిత వివాహ పరిచయవేదికను జయప్రదం చేయాలి - బలిజ సంఘం అధ్యక్షులు మాసూల్ ప్రసాద్**



సమావేశమైన బలిజ సంఘం నాయకులు

**తాడిపత్రిఅర్బన్, జూలై 19 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ కమ్యూనిటీ హాల్ అభివృద్ధిపై బలిజ సంఘం అధ్యక్షులు మాసూల్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాసూల్ ప్రసాద్ మాట్లాడుతూ కొత్త కార్యవర్గం ఏర్పాటు అయిన రోజు నుంచి కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం కార్యవర్గ సభ్యులందరూ కలిసి కలిసికట్టుగా శ్రమిస్తున్నారన్నారు. పట్టణంలో ఉన్న బలిజ సామాజిక వర్గంలో సంఘం అభివృద్ధి కోసం పాటుపడుతున్న వ్యక్తుల వద్ద నుంచి ఏడాది కాలం వడ్డీ లేకుండా డబ్బులు ఇవ్వాలని కోరడంతో లక్షలాది రూపాయలు డబ్బులు అందజేయ డం జరిగిందన్నారు. ఆ డబ్బులతో కళ్యాణ మండపం అభివృద్ధి పనులను వేగవంతం చేశామన్నారు. ప్రహరీ గోడ కూలిపోవడంతో నూతనంగా నిర్మించడం జరిగిందన్నారు. కళ్యాణ మండపం పూర్తిగా ఆధునీకరించి వధువు, వరుడు గదులను పునర్ నిర్మించడం జరిగిందన్నారు. కళ్యాణ మండపం అన్ని కులాల వారికి అద్దెకు ఇచ్చే విధంగా ఏర్పాటు చేశామన్నారు. డైనింగ్ హాల్ ఆధునీకరించేందుకు ప్రణాళికలు రచించామన్నారు. బలిజ సంఘంలోని కార్యవర్గ సభ్యులతో పాటు కుల పెద్దలు చాలామంది తమ వంతు సాయంగా డబ్బులు అందించడం వల్ల ఈ కార్యక్రమం సాధ్యమైందన్నారు. సంఘానికి వచ్చిన జమలు, ఖర్చుల వివరాలు సభ్యులకు వివరించారు. ఈనెల 26వ తేదీన జిఎంఆర్ బలిజ కులస్తుల ఉచిత వివాహ పరిచయవేదికను కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆసక్తి ఉన్న వారు తమ పిల్లల బయోడేటాను, ఫోటోలను తీసుకొని వచ్చి ఉచితంగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందులో ధనిక, పేద వ్యత్యాసం లేకుండా పెళ్లి కాని యువతీ యువకులు, భర్త గాని భార్య గాని చనిపోయిన వారు, విడాకులు తీసుకున్న వారు, ఒంటరిగా ఉన్నవారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమకు నచ్చిన వారిని ఎంపిక చేసుకొని వివాహాలు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని బలిజ సామాజిక వర్గం వారు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. సోమవారం నుంచి ప్రతి సోమవారం శివకామేశ్వరి సీతారాముల ఆలయంలో స్వామివారికి కార్యవర్గ సభ్యులచే అభిషేకం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి బలిజ సామాజిక వర్గీయులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఒక్కొక్క వారం ఒక కార్యవర్గ సభ్యులు అభిషేకాలు చేయిస్తారని అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ బలిజకుల వ్యవస్థాపకులు వెంకటరమణ, బలిజ సంఘం గౌరవ సలహాదారుడు మాదాసు పెద్దమల్లేసు, ఉపాధ్యక్షులు కోటపోతుల ప్రసాదు, మాదాసు మల్లేష్, చల్లా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి చిక్యాల సుబ్రమ్మణ్యం, కోశాధికారి కూనిశెట్టి విశ్వనాథ్, ఆలయ కమిటీ అధ్యక్షులు పగడాల జయకృష్ణ, జాయింట్ సెక్రెటరీ గాదంశెట్టి ప్రసాదు, కార్యవర్గ సభ్యులు జింక శేఖర్, వెళ్ళబోయిన శ్రీనివాసులు, గాజుల పుల్లయ్య, చింతమాను వెంకటనారాయణ, పృథ్వీపతి రమేష్, ఆకుల శ్రీకాంత్, కృష్ణయ్య, జక్క రఘురామయ్య, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివయ్య, తదితరులు పాల్గొన్నారు.